నవతెలంగాణ మహబూబ్‌నగర్
1
మంగళవారం 31 జనవరి 2023

'వికలాంగులకు బడ్జెట్లో 5శాతం నిధులు కేటాయించాలి'

నవతెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం కోసం ఐదు శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు మధుబాబు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం ఇచ్చారు. జిల్లాలో వికలాంగులు రుణాల కోసం దరఖాస్తులు చేసుకొని రెండు సంవత్సరాలు గడిచి పోతున్న ఇప్పటివరకు ఒక్కరికి కూడా రుణం మంజూరు కాలేదని వారు ఆరోపించారు. వికలాంగుల వివాహ ప్రోత్సాహాలు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నామని వారు అన్నారు. నిధులు లేక వికలాంగుల పరికరాలు జిల్లా యంత్రాంగం కొనడం లేదన్నారు. ఈ బడ్జెట్ సమావేశంలో అధిక నిధులు కేటాయించి వికలాంగులకు పెన్షన్ ప్రతినెల పదివేల రూపాయలు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు మనసు మార్చుకొని మంచిగా మెలగాలి

మహబూబ్ నగర్ : జిల్లా జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు మనసు మార్చుకొని బయటకు వెళ్లిన తర్వాత సమాజంలో మంచిగా మెలగాలని సీటీం ఇంచార్జి హనుమప్ప అన్నారు. సోమవారం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, పోలీస్ షీ టీమ్ కలిసి జిల్లా జైలు నందు ఖైదీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఖైదీలని ఉద్దేశించి షీ టీమ్ ఇంచార్జి హనుమప్ప ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మహిళా పోలీస్ స్టేషన్ మాట్లాడుతూ మీరు ఈ నాలుగు గోడల మధ్యలో ఉండి ఫ్యామిలీని పిల్లలను కోల్పోతున్నారు ఇకనైనా మార్పు తెచ్చుకొని సమాజంలో మంచిగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమం నందు, శీఎం సంధ్యారాణి, సీనియర్ సివిల్ జడ్జి సెక్రెటరీ, వెంకటేశం, జిల్లా జైలు సూపరింటెండెంట్, హనుమప్ప ఇన్స్పెక్టర్ ఉమెన్ పిఎస్ ఇంచార్జి షీటీమ్స్, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

కంటికి 'వెలుగు'?

- ఈనెల 18 నుండి అంధత్వ నివారణ చర్యలు మొదలు
- ఆపరేషన్ లేకుండా మమ అనిపిస్తున్న వైద్య అధికారులు
- 40 ఏండ్లకే మందగిస్తున్న చూపు
- బయట పడుతున్న లక్షల కేసులు
- ఆందోళనలో ప్రజలు



సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న మాట కంటి ప్రధాన్యత తెలియ జేస్తోంది. ఏ కారణం చేతనయినా.. కంటి చూపు కోల్పోతే ఇక ప్రపంచమంతా అందకారం అవుతోంది. శరీరంలో ఏ బాగం కోల్పోయినా..బతక వచ్చు . కళ్లు లేకుంటే శరీరమంతా నిస్సత్తువుగా మారుతోంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం ఈనెల 18 నుండి అందత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమం మొదలు పెట్టింది. ఈ కార్యక్రమంలో బాగంగా కేసులు లక్షల్లో బయట పడుతున్నాయి. అయితే శస్త్రచికిత్సలు అవసరం అయిన వారికి చికిత్సలు ఎక్కడ చేయిస్తారో అధికారులు చెప్పడం లేదు. దీంతో కంటి వెలుగులో గుర్తించిన వైద్యుల నయం కోసం బాదితులు ప్రయివేటు ఆసుపత్రులు ఆశ్రయించాల్సి వస్తోందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమంలో అధికరులు నిమగ్నం అయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 441 గ్రామ పంచాయితీలున్నాయి. 86 మున్సిపల్ వార్డులున్నాయి. వీటిపరిధిలో కంటి వెలుగు కార్యక్రమం నడుస్తోంది.ఇప్పటి వరకు మొదటి విడుత కంటి వెలుగులో భాగంగా ఏడు లక్షల 51 వేల మందికి పరీక్షలు నిర్వహించారు. 49 వేల మందికి రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ చేశారు..ఇక రెండో విడుత సందర్భంగా 10,67,836 మంది ఉండగా 6,94,093 మంది 18 ఏళ్ల పైబడిన వారున్నారు. వీరిలో ఇప్పటివరకు 44వేల 264 మందికి కంటి పరీక్షలు చేశారు. 17 ట్రాన్స్ జెండాలకు సైతం పరీక్షలు నిర్వహించారు. 7647 మందికి రీడింగ్ అద్దాలను 5265 మందికి ప్రిస్కిప్షన్ అద్దాలను ఇవ్వడానికి గుర్తించమైన్నది. . 31322 మందికి ఏలాంటి కంటి సమస్యలు లేవని గుర్తించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 73 గ్రామాలల్లో 45, 864 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 8617 మందికి రీడింగ్ అద్దాలు 6228 మందికి ప్రిస్కిప్షన్ అద్దాలు ఇవ్వాలని గుర్తించారు. వనపర్తి, నారాయణపేట, గద్వాలలో సైతం కంటి వెలుగు కార్యక్రమం నడుస్తోంది.

శస్త్ర చికిత్సలు ఏవి ?

ఉమ్మడి జిల్లాలో కంటివెలుగు చికిత్సలు ముమ్మరంగా జరుగుతున్నాయి. అయితే ప్రధాన కంటి సమస్యలు బయట పడితే వాటిని శస్త్ర చికిత్సల ద్వారా నయం చేయాల్సి ఉంది. ప్రదానంగా కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కేవలం సమస్యలను మాత్రమే గుర్తిస్తున్నారు. ఆపరేషన్ కావాల్సిన వారికి ఎటువంటి సహకారం లేదు. దీంతో వీరు ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది.అందుకే ప్రభుత్వం శస్త్ర చికిత్సలు అవసరం ఉంటే ఖర్చు ప్రభుత్వమే బారించాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

'రేపటి నుంచి మన ఊరు- మన బడి'



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మన ఊరు-మన బడి కింద పూర్తయిన పాఠశాలలను ఫిబ్రవరి 1 న ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. సోమవారం ఆయన ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా నూతన కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్దనుండీ ఫిర్యాదులను స్వీకరించారు. 86 మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులు సమర్పించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ పిర్యాదు ల పై సమీక్షిస్తూ జిల్లా అధికారులు ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ,ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు పెండింగులో ఉన్న అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఫిర్యాదులు పరిష్కరించాలని చెప్పారు. అనంతరం మన ఊరు- మన బడి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ...మన ఊరు -మన బడి కింద పూర్తి చేసిన పాఠశాలలను ఫిబ్రవరి 1 న ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రజా ప్రతినిధులు,తల్లి తండ్రుల ను ప్రారం భోత్సవానికి పిలవాలన్నారు.జిల్లాలోని మహబూబ్ నగర్,జడ్చర్ల,దేవరకద్ర నియోజక వర్గాలలో సైతం పూర్తయిన పాఠశాలలను ప్రారంభించాలన్నారు. సుమారు 20 పాఠశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉండగా,మరో 30 పాఠశాలల్లో ల్యాండ్ స్కేప్ అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు,జెడ్పీసీఓ జ్యోతి,ఆర్‌డిఓ అనిల్ కుమార్,డిఆర్‌డిఓ యాదయ్య,జిల్లా అధికారులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ



మహబూబ్ నగర్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లో ఈనెల 28, 29 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభా చాటి పతకాలు సాధించినట్లు జిల్లా తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు సోమవారం తెలిపారు. ఈ పోటీల్లో 56 మంది క్రీడాకారులు పాల్గొనగా వీరిలో 5 మంది బంగారు పతకాలు, 9 మంది రజత పతకాలు, 16 మంది కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. టీం మేనేజర్ గా శంకర్, కోచ్ గా రాజేష్ వ్యవహరిం చినట్టు తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షులు బాబు దేవిదాస్, కార్యదర్శి సురేందర్ బాబు, ఉపాధ్యక్షులు జి. సాయిలు , కోశాధికారి ప్రవీణ్ కుమార్ , కోచ్ లు అభినందించారు. జిల్లా క్రీడాకారులు తైక్వాండో క్రీడలో జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

భారత్ జోడోయాత్రతో కాంగ్రెస్ అధికారంలోకి..



మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తుందని జిల్లా అధ్యక్షులు జై మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గడియారం చౌరస్తా పార్టీ ఆఫీస్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలోని విచిన్న రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని ఐక్యత చేస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసిందని వారు తెలిపారు. దాదాపు 4000 కిలోమీటర్ల పాదయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు విజయవంతంగా సాగిందని వారు తెలిపారు. అదే స్ఫూర్తితో పీసీసీ గెలుపు మేరకు ఫిబ్రవరి 6వ తేదీ నుండి జిల్లాల ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పేరుతో యాత్ర చేపడుతున్నట్లు వారు తెలిపారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్వాల్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ ఏడు సంవత్సరాల దేశంలో మతల మధ్య కులాల మధ్య చిచ్చుపెట్టి విచిన రాజకీయాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బిజెపి చేస్తున్న ఈ అరాచకాలకు చెక్కు పెడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్ మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు సాయి బాబా యశోద తదితరులు పాల్గొన్నారు.

మొదటి నుంచి పార్టీ కోసం కృషి

- గోలీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



బీఆర్ఎస్ అగ్రనాయకులు సిఎం కేసీఆర్ మొదటి నాపట్ల సానుకూలంగా ఉన్నారు. వివిధ సందర్భాలలో నాకు కొన్ని అవకాశాలు వచ్చినా... ఇతరుల కోసం నేను వదలుకున్నాను.జడ్పీటీసీగా నాకు నా భార్యకు ఇస్తామన్నారు. అయితే అక్కడి పార్టీలో పనిచేస్తున్నవారి మోహం చూసి నేను పోటీకి దూరంగా ఉన్నాను. దేశంలో అభివృద్ధిలో తెలంగాణ ముందు వరసలో ఉంది. చిత్త శుద్ధితో పనిచేసే జాతీయ నాయకుడి ఆధ్వర్యంలో పనిచేయడం నాకు గర్వకారణం.ఈసారి కల్వకుర్తి నుంచి నాకు పోటీ చేసే అవకాశం ఉంటుందని బలంగా అకాంక్షిస్తున్నానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉద్యమ కాలం నుంచి ఉన్న టీఆర్ఎస్ మాదిరిగానే ఇప్పుడు వచ్చిన బీఆర్ఎస్ జాతీయంగా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్న నమ్మకం ఉంది. ఏపార్టీ అయినా.. నాయకులు ఏర్పాటు చేసుకునే ఎజెండాను బట్టి ఫలితాలు ఉంటాయి. టీఆర్ఎస్ మాదిరిగానే బిఆర్ఎస్ ఈ దేశంలో మంచి ఫలితాలు తెచ్చే అవకాశాలు ఉన్నాయి. దేశ ప్రధాని కేసీఆర్ అయితే సంక్షేమ పథకాలలో మన దేశం ప్రపంచంలోనే ముందు వరుసలో ఉంటుంది. ముఖ్యంగా కల్వకుర్తిలో ఇప్పుడున్న ఎమ్మెల్యే ప్రజాబలం కోల్పోయాడనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడికి ప్పుడు ఎన్నికలు వస్తే...ప్రతికూల ఫలితాలు వస్తాయనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కల్వకుర్తిలో బీజేపీ నుంచి ఆచారి,కల్వకుర్తి నుంచి వంశీచంద్‌రెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,టీఆర్ఎస్ నుండి జైపాల్‌యాదవ్ పోటీ చేస్తే.. ఇతరులు సునాయసంగా గెలిచే ఆవకాశాలు ఉన్నాయి. అందుకే మొదటి నుండి టీఆర్ఎస్ పార్టీలో ఉంటూ.. పార్టీకి ప్రజలకు విశేష సేవలందిస్తున్న నాకు అవకాశం కల్పిస్తే... పార్టీల కతీతంగా మద్దతు లభిస్తోంది. జైపాల్‌యాదవ్‌కు రెండు సార్లు అవకాశం ఇచ్చి గౌరవించారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి రెండు సార్లు ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించారు. ఇక బాలాజి సింగ్‌కు జడ్పీటీసి అవకాశం ఇచ్చి జిల్లా జడ్పీ వైఎస్ చైర్మన్‌గా చేశారు. ఇక మిగిలింది నేను ఒక్కడినే. మొదటి నుండి ఎవరికి టికెట్ ఇచ్చినా.. గెలిపించడానికి శాయిశక్తులా కృషి చేశాను.అసలు కల్వకుర్తి జిల్లాకు ఉండాల్సిన మౌళిక సౌకర్యాలున్నాయి. ఇక్కడ విద్య, వైద్య ఆలయాలు సరిగ్గా పనిచేయడం లేదు. నేను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని దగ్గర ఉండి గమనించాను.ఎమ్మెల్యేగా ఎటువంటి విధులు నిర్వహించాలో నాకు బాగా తెలుసు.అందుకే కల్వకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే.. ఈ ప్రాంత అభివృద్ధి చేసి చూయిస్తాను.

పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

- శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అర్హులైన పోడు భూమి రైతులకు పోడు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా కలెక్టర్ల ను సూచించారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి ఏ. ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో కలిసి విడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ఎస్సి ఎస్టీ పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా నిబంధనల అనుసారం అటవీ ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. గ్రామ సభలు నిర్వహించి జిల్లా స్థాయి కమిటీకి పంపిన ప్రతిపాదనలను కలెక్టర్లు మరోమారు నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి అర్హులైన వారికి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చేవిధంగా ఫిబ్రవరి 7 లోపు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎక్కువ మంది కి లాభం చేకూర్చే విధంగా చూడాలని మళ్ళీ పోడుకు అవకాశం లేకుండా అటవీ ప్రాంతాన్ని కాపాడేవిధంగా చూడాలన్నారు. దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న అర్హులకు పోడు పట్టాలు ఉచ్చి మళ్ళీ అటవీ జోలికి వెళ్లకుండా రాబోయే రోజుల్లో ఆటవికి ఎలా ంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసు కోవాలని కలెక్టర్లను కోరారు. ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన నిబంధనల మేరకు పోడు పట్టాలు ఉచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కంటి వేలుగు, యపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, పామ్ ఆయిల్ తోటల సాగు పై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కంటివేలుగు లో జిల్లాల నుండి వస్తున్న దూరపు చూపు కంటి అద్దాల రిపోర్టులు, తప్పు గా దిద్దినవి వస్తున్నాయని, మరికొన్నింటిలో ముఖ చిత్రాలు సరిగ్గా ఉండటం లేదని వాటిని సరి చేసి పంపాలని ఆదేశించారు. పదోన్నతి, బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ఉత్తర్వులు మాత్రం విద్యా సంవత్సరం పూర్తి అయ్యేనాటికి జారీ చేయాలని సూచించారు. ఫిబ్రవరి 1 నుండి మన ఊరు మన బడి మోడల్ పాఠశాలాలను ప్యారం భోత్సవం చేసుకునే విధంగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మను చౌదరి, ఆదనపు కలెక్టర్ మోతిలాల్, డిఎఫ్ఓ రోహిత్ రెడ్డి గోపిడి, జిల్లా వైద్య అధికారి డా.సుధాకర్ లాల్, డిఈఓ గోవిందరాజులు, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్,బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం'



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జాతిపిత మహాత్మా గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. క్లాక్ టవర్ లో గల మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు జిఎంఆర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ప్రపంచానికి ఆదర్శనీయమని అన్నారు. అహింసా వాదంతో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడని అన్నారు.

- అబ్దుల్ ఖాదర్ దర్గాలో కాంగ్రెస్ నాయకుల ప్రార్ధనలు

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని అబ్దుల్ ఖాదర్ దర్గాలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఉబేదుల్లా కొత్వాల్, డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, ఎస్. వినోద్ కుమార్, సీనియర్ నాయకుడు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు జహీర్ అక్తర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, నాయకులు సిరాజ్ ఖాద్రీ, అవెజ్, అజ్మత్ అలీ, రాఘవేందర్ రాజు, నాగరాజు, చంద్ర శేఖర్, పీర్ సాదిక్, అబ్దుల్ హక్ పాల్గొన్నారు.

- బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న నాయకులు

భారత్ జోడో యాత్ర విజయవంతం సందర్భంగా స్థానిక మల్లికార్జున్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

బీఆర్ఎస్ గద్దె దించే వరకు పోరాటం ఆగదు : నాగం

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : హామీలను గుప్పిస్తూ ప్రజలను మోసం చేసిన కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ నేతల ప్రకటనను నమ్మి మోసపోకుండా రాబోయే ఎన్నికలలో బీజేపీ టీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దించాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి , టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ మల్లురవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ కోరారు సోమవారం నియోజకవర్గంలోని గుట్టలపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించారు అంతకుముందు జిల్లాలోని ఉమామహేశ్వర ఆలయంలో టి పి సి సి ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ మల్లురవి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ఆయన పూజలు నిర్వహించారు అనంతరం గ్రామానికి చేరుకున్న మల్లురవి నాగం జనార్దన్ రెడ్డి లకు ప్రజలు ఘనస్వాగతం పలికారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు పాలకుల వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని పేదల కోసం పనిచేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రెండు పడకగదుల నిర్మాణపు హామీ ఏమైంది అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడూర్ జడ్పీటీసీ రోహిణి గోవర్ధన్ రెడ్డి తెలకపల్లి జడ్పీటీసీ సుమిత్ర బాలయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగౌడ్ శ్రీనివాసులు తాడూరు మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య బిజినపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుహాసన్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తిమ్మాజీపేట పాండు నిజాం సలీం అహ్మద్ పాషా ఐఎన్‌టిసి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రాము మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హబీబ్ సీనియర్ నాయకులు నారాయణ గౌడ్ పాల్గొన్నారు

ప్రజాసేవకు నా జీవితం అంకితం

- ఉప్పల చారిటబుల్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజలకు బంతి చేయాలనే సంకల్పంతో ముందుకి అడుగు వేస్తే ఎవరు ఆపలేరు. మనకు తోచినంత కుదిరినంతగా సహాయం చేయడం మొదలు పెడితే అదే పది వేలు. మన ప్రయత్నం చిన్న వర్షపు చుక్కల్లాగా ప్రారంభమై అనంత సాగరవంతగా విస్తరించాలి. సమయంలో సమాజానికి న్యాయం జరగాల్సిన విషయంలోనూ ఎక్కడ రాజీపడరాదు. ప్రజల కొందాల్సిన సంక్షేమ పథకాలు ప్రజాప్రతినిధులు అధికారులు నిజమైన లబ్దాలకు అందేలా కృషి చేయాలి. సేవకు మారుపేరుగా నిలిచిన ఉప్పల వెంకటేష్ అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు . ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఏ సంస్థ చేయని విధంగా తలకొండపల్లి మండలంలో వెయ్యికి పైగా ఇండ్లు నిర్మించారు.

పేదల చదువు కోసం : తలకొండపల్లి మండలంలో పేదరికంతో చదువుకు దూరంగా ఉన్న వారిని చేరదీసి విద్యాభ్యాసానికి సహకరిస్తున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లిలో డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వారు చేయుటతో చదివిన ఎంతోమంది పేదలు నేడు ఉన్నత స్థానంలో ఉన్నారు విదేశాల్లోనూ మంచి జీవితం గడుపుతున్నారు.

మూడు వేల ఆర్థిక సహాయం : ఏదైనా కారణం చేత కుటుంబంలో భార్య లేక భర్త చనిపోతే వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా అనాధ కుటుంబాలను తీరదిస్తూ 3000 రూపాయలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 5000 మందికి పైగా ఈ ఆర్థిక సహాయం అందింది. వీరికి అందిస్తున్న సహాయం వల్ల ఉప్పల వెంకటేష్ పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంబులెన్స్ ఏర్పాటు : ప్రాణ రక్షణ కోసం ప్రస్తుత సమాజంలో అంబులెన్స్అవసరం ఎంతైనా ఉంది. అందుకే తలకొండపల్లిలో 25 లక్షల రూపాయలతో అంబులెన్స్ ఏర్పాటు చేయించారు. దీనిని 108 సేవల నిమిత్తం వైద్య రంగానికి అందజేశారు.ప్రభుత్వ పరిధిలో పనిచేసే ఈ వాహనం పేదలకు వైద్య పరంగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు.

తాగునీటి కోసం శుద్ధ జలాలు : మనకు వస్తున్న రోగాలలో నూటికి 90 శాతం మందికి కాలుష్య జలాల వల్లనే అనేక రోగాలు వస్తున్నాయి. ముఖ్యంగా తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఫ్లోరైడ్ రహిత తాగునీటిని అందించడం కోసం మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించారు.



మరెన్నో సేవలు : నిరుద్యోగులు అనేకమంది ఉపాధి లేక ఆర్థికంగా కృంగిపోతున్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. వ్యాపారాలు చేసుకునే వారికి సొంత డబ్బులతో కొన్ని యూనిట్లను పంపిణీ చేసి ఆదుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కల్వకుర్తి నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు 14,500 మందికి స్వయంగా కరోనా మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. లక్షకు పైగా శానిటైజర్లు మాస్కులు అందజేశారు. 25వేల కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు.తలకొండపల్లి మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను పూర్తిస్థాయిలో ఆధునీకీకరించారు. మొదటిసారిగా తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ మరియు సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయించారు. ఆమనగల్ మండలం చంద్రన్న పెళ్లి వార్డులో సుమారు ఐదు లక్షల రూపాయల ఖర్చుతో ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేయించాలి. మాడుగుల మండలం లోని అవురేపల్ గ్రామంలో తన సొంత ఖర్చుతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను నిర్మించారు.

మీ వాడిగా వస్తున్న ఆదరించండి : నేను నిత్యం ప్రజా సేవకు అంకితమై పని చేస్తున్నాను. చిత్త శుద్ధితో పనిచేయడం ద్వారానే ఈ మండల ప్రజలు ఆదరించారు. ఇంకా విస్తృతమైన సేవలు అందించడానికి నాకు ప్రజాప్రతినిధిగా గెలిస్తే మరింత ఉత్సాహం ఉంటుంది. రెట్టింపు బలం వచ్చే విధంగా ఈ నియోజకవర్గ ప్రతినిధిగా ఎమ్మెల్యేకు అవకాశం కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరుతున్నాను.

'జీపీ వర్కర్స్‌కు పెండింగ్ జీతాలు చెల్లించాలి'

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న వర్కర్ల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లిం చాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం రోజు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ వర్కర్లకు కొన్ని పంచాయతీలు రెండు నెలలు, కొన్ని పంచాయతీలు మూడు నెలలు, కొన్ని పంచాయతీలు నాలుగు నెలల పాటు జీతాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు.చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లు ఆ జీతాలు కూడా రాకపోవడంతో అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కొందరు గ్రామపంచాయతీ వర్కర్లు పస్తులతో కాలం వెళ్లదీస్తున్నారని, అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వకుండా అదనపు పనులు చెప్పి అధికారులు ప్రజా ప్రతినిధులు వేధిస్తున్నారని వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బాల నరసింహులు, వెంకట రాములు, భాను ప్రసాద్, నర్సింలు తదితరుల ఉన్నారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ లో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావుకు భూత్పూర్ మండల కేంద్రంలో దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం సేవలు అందిస్తూ కనీస వేతనానికి నోచుకోలేకపోతున్నారని వారు అన్నారు. పక్క రాష్ట్రంలో ఆశా వర్కర్లకు నెలకు ఫిక్స్ వేతనం ఇస్తున్నారని అదే తరహాలో ఇక్కడ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడంలో ఎక్కువ సమయం పని కేటాయించి పనిచేస్తున్నారని వారు తెలిపారు. ఆశా వర్కర్ల శ్రమను గుర్తించి ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ సాధన ఇతర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ లో కనీస వసతులు కల్పించాలని వినతి

నవ తెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల రైల్వే స్టేషన్ లో కనీస వసతులు కల్పించాలని స్టేషన్ మాస్టర్ శంకర్ కి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్యయ్య వినతిపత్రం అందజేశారు. సోమవారం జడ్చర్ల రైల్వే స్టేషన్ లో వసతులు పరిశీలించిన నాయకులు మాట్లాడుతు రైల్వే స్టేషన్ లో కనీస వసతులు బాత్రూమ్స్ తాగునీరు అసంపూర్తిగా ప్లాట్ ఫామ్ మ్యానువల్స్ ఇప్పటికే ప్రహరీ గోడలు క్రాక్స్ వచ్చయని, టు వీలర్ పార్కింగ్రైల్వే అండర్ బ్రిడ్జి ఇంకొక పైవంతెన పాదచారులకు నిర్మించాలని వారు కోరారు. నాసిరకం పనులు చేస్తూన్న రైల్వే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE I
ADDL.DIST.JUDGE
AT ;MAHABUBNAGAR.
A.S.No. 30 of 2020

Between:
Teegala Venkataiah ...Appellant
And
Teegala Anjaneyulu ....Respondent

To,
Teegala Anjaneyulu, S/o. T.Venkataiah, aged 34 years,occ:agriculture,R/o.H.No.1-94, palakonda village of Mahabubnagar mandal,Mahabubnagar District. ......Respondent

NOTICE

Take notice of the fact that in the above appeal suit vide A.S.No. 30/2020 filed by the appelant against you and it is posted on 08-02-2023 for your appearance. Hence you are hereby directed to appear before this Hon'ble court on the said date i.e.,on. 08-02-2023 at 10-30 A.M.in person or through an Advocate, otherwise the case will be decided as expate against you.

// By order of the Court //

M.VINAY KUMAAR
M.A.L.L.B.
Advocate,
H.No.1-7-183/8E,
Hanuman Nagar,
New Gunj,Mahabubnagar
Cell No. 9441301395



మంత్రి నిరంజన్‌రెడ్డికి వినతి

వనపర్తి : అంగన్వాడీటీచర్లు,హెల్పర్లు, మినీవర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు సోమవారం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డికి అందజేశారు. జనవరి 30న చిట్యాలలో మంత్రి పర్యటన సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లాగౌరవ అధ్యక్షులు పుట్టాంజనేయులు, జిల్లాప్రధాన కార్యదర్శి బీ. నారా యణమ్మ, జిల్లాఉపాధ్యక్షులు బి కవిత, ప్రాజెక్టు అధ్యక్షులు జీ. జ్యోతి , ప్రాజెక్టు నాయకులు విజయలక్ష్మి, భాగ్యమ్మ, సుమిత్రలు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు ఏరియాస్‌తో సహా చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంనాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలన్నారు. టీచర్లతో సమానంగా అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని కోరారు.

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి : కలెక్టర్

వనపర్తి : ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులు 6, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 10, మొత్తం 16 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఆశిష్ సంగ్వాన్, డీ.వేణుగోపాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో జలవనరులకు తొలి ప్రాధాన్యత

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- చిట్యాలలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం





వనపర్తి : తెలంగాణలో జల వనరులకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్రవ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో చెక్ డ్యాంలు, రైతువేదిక, మున్నూరుకాపు, సగర, ఎస్సీ, శాలివాహన, యాదవ, రజక, వాల్మీకి, మత్స్యకార, మహిళా సమాఖ్య భవనాలను, పల్లె ప్రకృతి వనాన్ని ప్రారం భించి, డబల్ బెడ్రూం ఇండ్లు, ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణా నికి రాష్ట్రవ్యవసాయ శాఖా మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దీర్ఘ ప్రణాళికతో భారీ ప్రాజెక్టుల నిర్మాణం, చెరువులు, కుంటల పునరుద్ధరణ, పారుతున్న వాగు, వంకలపై చెక్ డ్యాంల నిర్మాణం చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఉండే ఎత్తు పల్లాలు సాగునీటిని ఒడిసి పట్టేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. వెయ్యేళ్ల క్రితం కాకతీయ రెడ్డి రాజులు కట్టిన గొలుసుకట్టు చెరువులు తెలంగాణకు ఆదెరువుగా నిలిచాయన్నారు నదీజలాలను సద్వినియోగం చేసుకునే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరం, సీతారామసాగర్, పాల మూరు -రంగారెడ్డి, డిండీ ఎత్తిపోతల పథకాలు నిర్మించనున్నట్లు పేర్కొ న్నారు. దీంతో పాటు ప్రతి వాగు, వంకను సజీవంగా ఉంచేందుకు చెక్ డ్యాంల నిర్మాణం జరుగుతున్నదన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 15 చెక్ డ్యాంలు నిర్మించడం జరిగింది. ఒక్కో చెక్ డ్యాం ఒక చెరు వుకు సమానంగా ఉన్నదన్నారు. సగటున ఒక చెక్ డ్యాం వెయ్యి నుంచి 1500 ఎక రాలకు సాగునీరు అంది స్తున్నద న్నారు. ఈ వానాకాలంలో ఒక్క వనపర్తి నియోజకవర్గంలో 98 వేల ఎకరాలలో వరి సాగయ్యిం దన్నారు. తెలంగాణ నుంచి నీటి కరువును శాశ్వతంగా దూరం చేసిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. ఈ రోజు జరుగుతున్న సాగునీటిపారుదల, అభివృద్ధి భారతదేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టింద న్నారు. తెలంగాణలో ప్రతి చేతికి పని, ప్రతి చేనుకు నీరు, ప్రతి మనిషికి ఉపాధి దొరికే పరిస్థితులు వచ్చాయన్నారు. వనపర్తి నియోజకవర్గంలో చెక్ డ్యాంల నిర్మాణానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులకు, మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

కోటి 39 లక్షల ఎకరాలలో వ్యవసాయం

పెద్దమందడి : తెలంగాణలో కోటి 39 లక్షల ఎకరాలలో వ్యవసాయం సాగు అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం మోజర్ల ఉద్యాన కళాశాలలో నిర్మించిన బాలికల వసతిగృహం అదనపు గదులను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వీసీ డాక్టర్ నీరజా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యాన పంటలలో ఎకరాకు 10 నుంచి 12 టన్నుల ఉత్పత్తి వస్తున్నదని అన్నారు.వ్యవసాయ పంటలతో పోల్చుకుంటే ఉద్యాన పంటలలో ఉత్పాదకత ఎక్కువన్నారు. ఒక వంతు ఆహార పంటలు, రెండు వంతుల ఉద్యాన పంటలు సాగు చేసేలా రైతులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. బంగారు పంటలు పండే భూములున్న దేశం భారతదేశం అన్నారు. దేశంలో సరాసరి ఏడాదికి ఒక వ్యక్తి సరాసరి 6 కిలోల మాంసం వినియోగిస్తున్నారని, కానీ తెలంగాణలో 28 కిలోలు వినియోగిస్తున్నారన్నారు. దీని వల్ల అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సునీతతిరుపతయ్య, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, గ్రంథాలయ చేర్మెన్ లక్ష్మయ్య కురుమూర్తి యాదవ్, కుమార్ యాదవ్, బుచ్చిలింగం, రాములు గౌడ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి



నవ తెలంగాణ - వనపర్తి

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి వనపర్తి జిల్లా వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. సోమవారం చిట్యాల రైతు వేదిక దగ్గర ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నిరంజన్‌రెడ్డిని వనపర్తి జిల్లా వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ జరుగబోయే అసెంబ్లీ సమావేశంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో తిరిగి పునరుద్ధరించాలని, అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. అందుకు మంత్రి స్పందిస్తూ ఎస్టీ రిజర్వేషన్ పై సానుకూలంగా స్పందించి సీఎం మాట ఇచ్చారని, జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్టీ రిజర్వేషన్ అసెంబ్లీ సాక్షిగా బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపుతామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టీ కే కురుమన్న , రామ్మూర్తి నాయుడు, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, హరిశంకర్ నాయుడు, వేణుగోపాల్, ఉంగరం తిరుమల్, ఉమ్మల రాములు, మధులత ,రఘుపతి నాయుడు, బుద్దన్న అంజి, పి రవికుమార్, నీల స్వామి, కుమారస్వామి ,బలరాం నాయుడు ,ఎంకే మూర్తి ,రామస్వామి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి : కలెక్టర్



వనపర్తి : ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వాతంత్ర్యం సిద్ధించుటకు ప్రాణాలను అర్పించిన మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమర వీరులను స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ, అమర వీరులకు స్మరిస్తూ వారి ఆశయా లను తప్పక పాటించాలని సూచించారు. అనంతరం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "కుష్ఠు వ్యాధి నివారణ దినోత్సవం" సందర్భంగా జిల్లా అధికా రులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ క్షయవ్యాధిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చేర్పించాలని సూచించారు. శరీరంపై మచ్చలు ఉండి, అవి మొద్దుబారి ఉన్నట్లైతే క్షయవ్యాధి లక్షణాలుగా గుర్తించి, వారికి వెంటనే చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్, (రెవెన్యూ) డీ. వేణుగోపాల్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పెబ్బేరు : పెబ్బేరు పురపాలక పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ సోమవారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాలతో మొదటగా రెండో వార్డులో నిర్వహిస్తున్న కంట పరీక్ష కేంద్రాన్ని సందర్శించి నమోదు వివరాలు పరిశీలించారు. అనంతరం ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పట్టణ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠ ధామం పనులను పరిశీలించారు . మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్ , మేకల సుమతి ఎల్లయ్య యాదవ్ , చిన్న ఎల్లారెడ్డి, గోపిబాబు , పట్టణ నాయకులు వెంకట్రాములు ,సత్యానారాయణ , మేనేజర్ గణేష్ బాబు , జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ఉమామహేశ్వర్‌రెడ్డి,మెప్మా అధికారిణి రాధా పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై అప్రమత్తం కావాలి

కొత్తకోట : పాడి పశువుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో జాతీయ సేవా పథకం (ఉచిత పశు ఆరోగ్య శిబిరం) కార్యక్రమాన్ని కొత్తకోట మండలం రాయినిపేట, సంకిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖజిల్లా అధికారి పాల్గొని మాట్లాడారు. పశువుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఖనిజ లవణ మిశ్రమం తప్పని సరిగా వాడాలనే ఆవశ్యకతను రైతులకు వివరించి ఖనిజ లవణ మిశ్రమ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. మొత్తం 225 పశువులకు ఉచిత ఆరోగ్య గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కార్యక్ర మంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక ,సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, ఎంపీటీసీ రాధా సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటరామిరెడ్డి, అయ్యన్న, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ట్రేని డాక్టర్స్, కొత్తకోట మండల పశువైద్యాధికారి డాక్టర్ బీ. విజయ్ కుమార్, పానగల్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్యామ్,డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎల్ ఎస్ ఎ రవీందర్ రెడ్డి, విఎ గణేష్, వి ఏ శిల్ప , విఎ అరుణ, ఓఎస్ లు కుత్బుద్దీన్,రఘునందన్,యన్. నాగరాజు, పుష్ప, రామాంజనేయులు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జయసింహ , గోపాల మిత్రలు మొగులన్న, తిరుపతయ్య, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు విరాళం



పెబ్బేరు : మండలంలోని రంగాపురంలో చింతల వెంకటేశ్వరస్వామి దేవాలయం ధ్వజ స్తంభం, బొడ్రాళ్ల ప్రతిష్టాపనకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్ర శేఖర్ రెడ్డి స్వామివారిని దర్శించు కొని ఆలయ ప్రాంగణంలో రూ. 51వేల విరాళంగా నగదును అందజేశారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తునందుకు కమిటీ సభ్యులను అభినందించారు. ఆలయకమిటీ సభ్యులు రావుల చంద్రశేఖ ర్‌రెడ్డిని పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీ. రాంచ ంద్రారెడ్డి, ఎన్. కృష్ణారెడ్డి, వాసుదేవారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,రాజశేఖర్, బాపన్ పల్లి రమేష్, అలేటి బుచ్చన్న, గోవిందు, రాముడు, భగవంతు, వెంకటస్వామి గౌడ్, టీడీపీ నాయకులు మాధవరెడ్డి, గోల్డ్ బాలస్వామి, ఎల్లగౌడ్, బాలయ్య అఖిల్ పాల్గొన్నారు.

కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి : వామపక్ష నాయకులు

- దాడికి నిరసనగా ర్యాలీ, ధర్నా



ఆత్మకూర్ : దళితులపై దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్లలో గత నాలుగు రోజుల క్రితం దళితులపై జరిగిన దాడికి నిరసనగా దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం నుంచి ర్యాలీగా బయలుదేరి పురవీధుల గుం డా పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది. పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు విజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ నెల 26న పిన్నించర్లలో దళితులపై దాడి జరిగిన రోజు నుంచి ఇప్పటివరకు కేసు నమోదు చేయడం లేదని దళితులను ఉద్దేశపూర్వకంగా మూకుమ్మడిగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంలో సీఐ కె ఎస్ రత్నం, స్థానిక ఎస్సై పీ. మహేష్‌గౌడ్‌లు ధర్నా చేస్తున్న వారి దగ్గరికి చేరుకొని వారిపై కేసు నమోదు చేయడమైనదని ఫిర్యాదు దారుడు లోపలికి రావాలని కోరారు. అంతటితో నాయకులు శాంతి ంచారు. సాయంత్రం కేసు నమోదు ఎఫ్ఐఆర్ కాపీని ఫిర్యాదుదారుడికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాసన్న ,అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు కే విజయ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, సీపీఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే విజయరాములు, సీపీఎం సీనియర్ నాయకులు మహమూద్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంతా డివిజన్ కార్యదర్శి ప్రసాద్ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు ,ఏఐటియూసీ జిల్లా కోశాధికారి , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్ ,అమరచింత మున్సిపాలిటీ చైర్మన్ జీఎస్ గోపి రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు కే రాజన్న, వామపక్ష నాయకులు ,రాబర్ట్, వెంకటన్న ,అబ్రహం, దళిత సంఘం నాయకులు , పిన్నంచెర్ల దళితులు, మహిళలు పాల్గొన్నారు.

బడ్జెట్లో ఐదు శాతం కేటాయించాలి

- జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి

వనపర్తి: బడ్జెట్లో ఐదు శాతం నిధులు వికలాంగుల కేటాయించాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి కోరారు. సోమవారం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రుణాలు వివాహ ప్రోత్సాహకం పరికరాలు పంపిణీ చేయాలన్నారు. పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా సొంత ఇల్లులు వికలాంగులందరికీ ప్రభుత్వం ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి, జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా నాయకులు రామాంజనేయులు, కృష్ణయ్య వెంకటయ్య, వెంకటమ్మ కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎవరెస్టు పర్వతారోహణ శిక్షణ

వనపర్తి : సోమ, మంగళవారాల్లో బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల బాలుర విద్యార్థులకు ఎవరెస్ట్ టాస్క్ పర్వతా రోహణ రెండ్రోజుల శిక్షణ కార్యక్రమం భువనగిరి ఖిల్లా వేదికగా నిర్వహించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనిల్ ప్రకాష్ కోరారు. సోమవారం భువనగిరి ఖిల్లా వేదికగా రాక్ క్లైంబింగ్ స్కూల్ పర్యవేక్షణలో వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల బాలుర విద్యార్థులకు ఎవరెస్టు టాస్క్ పర్వాతారోహణ శిక్షణ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు వనపర్తి జిల్లా నుంచి 57 మంది విద్యార్థులు, నాగర్ కర్నూల్ నుంచి54మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యా ర్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యార్థుల్లో సామర్థ్యం ఆధారంగా, శిక్షణలో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన విద్యార్థులకు భారత సైన్యం పర్యవేక్షణలో మంచు పర్వతా రోహణపై శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎవరెస్ట్ టాస్క్‌కు ఎంపికవుతారని బీసీ సంక్షేమ శాఖ అధికారి సూచించారు. కార్యక్రమంలో సహాయ సంక్షేమ అధికారి శ్రీధర్, వనపర్తి, నాగర్ కర్నూలు వసతి గృహాల వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన



ఆత్మకూరు: మండలంలోని కొత్తపల్లిలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నస్రీన్ బేగం, ఉప సర్పంచ్ పెంటమ్మ ఆశ కార్యకర్త లావణ్య, అంగన్‌వాడీ టీచర్ అరుణ ,ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ వర్ధంతి



నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సోమవారం గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కలువరాజు , రైస్ బిల్డర్ల సంఘం అధ్యక్షుడు రమేష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వంగ బాలకృష్ణ, పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కల్వ పావని, యువజన సంఘ అధ్యక్షుడు ఎలిసెట్టి రామ్మోహన్ , వాసవీ క్లబ్ అధ్యక్షుడు సూరంపల్లి నవీన్ పాల్గొన్నారు.

అమరచింతలో.. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ నాయకులుచ, ఎన్నారై పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో పాత బస్టాండ్ కూడలిలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి నాగరాజ్ గౌడ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మహాత్మాగాంధీ విగ్రహానికి మున్సిపల్ చేర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ పూలమాల వేసినివాళులర్పించారు .కా ర్యాల యంలో పురపాలక సిబ్బందితో కలిసి స్వాతంత్ర సమర యోధులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, తోఫిక్ , శక్తి యాప్ కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ ఉ పాధ్యక్షుడు ప్రకాష్, మైనారిటీ పట్టణ ఉపాధ్యక్షుడు అశ్ఫక్, గిరిజన మండల నాయకులు నాగు నాయక్, ఎస్సీ సెల్ నాయకులు సైమాన్, సీనియర్ నాయకులు నరసింహులు గౌడ్ ,మోహన్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా, మేనేజర్ కృష్ణయ్య, బాల గోవిందు, బిల్ కలెక్టర్ ఎం ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం



ఆత్మకూరు : అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో జనరల్ బాడీ సమావేశం కే. రాజన్న అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా ఎం కృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని రైతుల చట్టాలు అమలు కావడంలేదని వాపోయారు. రైతాంగానికి స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంతా డివిజన్ కార్యదర్శి ప్రసాద్, డివిజన్ నాయకులు సీ.రాజు జిల్లా నాయకులు బీ చింతలన్న, జీ వెంకటయ్య ,ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు , సామెల్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎల్ నాగరాజ్ , మణివర్ధన్ ,ఆశన్న, గాలేన్న, మహిమూద్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

గులాబీమయంగా ఆత్మకూర్



ఆత్మకూర్ : పట్టణంలోని వివిధ ప్రధానరోడ్లలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పుర స్కరించుకొని అభిమా ను లు పూజిత యువజన సం ఘాలుగా ఏర్పడి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో ఆత్మకూరు పట్టణం గులాబీమయమైంది, ఆత్మకూరు పట్టణంలోనే అమరచింత రోడ్డు వైపు , స్టేషన్ రోడ్డు వైపు , జన్మదిన కార్యక్రమం నిర్వహించే వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం అంతా గులాబీ ఫ్లెక్సీలతో నిండిపోయింది. అలాగే జూరాల గ్రామంలో ఆ పార్టీ నాయకులు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుసుకొని సంబురాలు చేసుకున్నారు. ఆత్మకూరు పట్టణంలోని అమరచింత రోడ్డు నందు గల పాత కరెంట్ ఆఫీస్ నుంచి డప్పు వాయిద్యాలతో పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం వరకు ఊరేగింపుగా వచ్చి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం నందు చిట్టెం రామ్మోహన్ రెడ్డి 60వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చిట్టెం జన్మదిన వేడుకలను నిర్వహించారు.

బాధిత కుటుంబానికి వస్తుసామాగ్రీ అందజేత




పానగల్ : మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో ఇటీవల గుడిసె దగ్ధమై అనాథగా మారిన కుటుంబానికి వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఖాజా కుద్బుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం తెల్ల రాళ్లపల్లి తండా సందర్శించి చిలికి శ్రీనివాసులు కుటుంబాన్ని ఆదుకున్నారు. గ్రామ ప్రజలు తరపున ఆ గ్రామ సర్పంచ్ శాంతమ్మ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యానాయక్ రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.బాధిత కుటుంబానికి వంట సామాగ్రి, దుప్పట్లు,, దుస్తులు నిత్యావసర సరుకులు, తాడిపత్రిలు గుడిసె కి సంబంధించిన సామాగ్రి అందజేయడం పట్ల ప్రత్యేకంగా సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడి ఆదేశాలు మేరకు.. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్‌చైర్మన్ సైదు కలాం భాష, వాలంటీర్లు మహమ్మద్ భాష, గోవిందు నాయక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల విత్తనాల పంపిణీ

పెబ్బేరు : ఇక్రీశాట్ వారి ఆధ్వర్యంలో మండలంలోని తోమా లపల్లి గామ రైతులకు సోమవారం బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద ఉదయ్ కుమార్ కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. సర్పంచ్ అరుణా మదు తెలిపారు. ఇంటి పెరటి కూర గాయల విత్తనాలపై అవగాహన కల్పించి ఆసక్తిగల రైతులకు ఇంటి పెరటి కూరగాయ విత్తనాలు, క్యాలెండర్లను 30 మంది రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణమధు ఎంపీటీసీ లావణ్య మొగు లన్న , రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ధర్మారెడ్డి , మాజీ సర్పంచ్ సురే ందర్ గౌడ్, రైతులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందచేత

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని చిన్న కొత్తపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్ సోమవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సంఘమోని పార్వతమ్మకు రూ. 20వేల చెక్కు, తోకల లక్ష్మికి రూ, 19 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. మంజూరు చేయించిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డికి , సహకరించిన గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉమామహేశ్వర క్షేత్రానికి భక్తుల విరాళం

అచ్చంపేట రూరల్ : నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట వాస్తవ్యులు శ్రీవాణి ఆప్టికల్స్ కూన్ రెడ్డి లింగారెడ్డి ధర్మపత్ని రజిత, కుమార్తెలు కూన్ రెడ్డి నివేదిత, కూన్ రెడ్డి సాత్విక సోమవారం ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ,ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని ఆనందం వ్యక్తం చేస్తూ అభివృద్ధిలో భాగంగా మా వంతు సహాయం అంటూ ముందుకు వచ్చి అన్నదానానికి 25,116/- రూపాయలు ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్‌కి అందజేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

'అనాధ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలి '

తాడూరు : అనాధ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలని ఇంద్ర పార్కులో అనాధల హరిగోశ దీక్ష తరలి వెళ్లారు ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గుట విజయ్ మాదిగ సోమవారం తాడూరు మండల కేంద్రంలోని తల్లిదండ్రులు లేని పిల్లలను కలిసి అనంతరం ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఇచ్చిన 2015లో అమ్మానాన్నలు లేని అనాధ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వమే అమ్మానాన్నలు అని చెప్పి అనాధలకు పిల్లలకు జిల్లాకు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని చెప్పి అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరు మహాజన మండల నాయకులు ఎర్రోళ్ల వెంకటస్వామి రాజు లక్ష్మయ్య పరశురాములు ఉన్నారు.

ఫలించిన బీసీ పొలిటికల్ జేఏసీ పోరాటం

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ డి. అరవింద్ చారి పాల్గొని సందర్భంగా మాట్లాడారు. ఎస్సై. కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో జరిగిన అవకతవకలను సరిదిద్ది న్యాయం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రజల యుగంధర్ గౌడ్ లకిడికపూల్ లోని డిజిపి కార్యాలయం ఎదుట వందలాది మంది అభ్యర్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. కానిస్టేబుల్ పరీక్ష పేపర్లో 22 ప్రశ్నలు ఎస్సై పరీక్ష పేపర్లో ఏడు బహుళైచిక ప్రశ్నలు తప్పుగా ఇచ్చారని అవి సరి చేయకుండానే ఫలితాలు విడుదల చేయడంతో అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ పోరాటం ఫలితంగా ప్రిలిమ్స్ లో అదనపు మార్కులు కల్పనున్నట్లు టిఎస్ఎల్‌పి ఆర్పి బోర్డు నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో రాజు. దివాకర్. ప్రసాద్ గౌడ్. అంజనేయులు. పరమేష్. శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎల్వోసి అందచేత

నవ తెలంగాణ- కొల్లాపూర్

కోడెర్ మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన పి శంకర్ తండ్రి బాలయ్య కి మోకాళ్ళ శస్త్ర చికిత్స సీఎంఆర్ ఎఫ్ పథకం కింద 2,00000 రూపాయల ఎల్వోసిని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందచేసిన ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి తమ వినతిని మన్నించి రూ.2 లక్షల ఎల్వోసిని మంజూరు చేయించినందుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు శంకర్ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

' రెవెన్యూ అధికారుల్లో చలనం రావాలి '

నవ తెలంగాణ- కోడేరు



మండలం లో డిప్యూటీ తహసీల్దార్ ఏసీబీ వాళ్లకు పట్టుబడంతో జిల్లాలో మిగతా రెవెన్యూ అధికారుల్లో చలనం రావాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ వ్యవస్థ అవినీతిమయంగా మారిందని ధరణి చట్టం రావడంతో ఆన్‌లైన్ ద్వారా రైతుల భూములు ఇతరుల పేర్లపై నమోదు కావడంతో, మిస్సింగ్ అవడంతో ఫోటో తప్పు రావడంతో వివిధ రకాల తప్పుల తోటి ధరణి నీ ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులు లంచాలకు రుచి మరిగారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ధరణి లోని లోపాలను సరిదిద్ది రైతుల భూముల సమస్యలు పరిష్కారం చేయాలని విలేకరులతో మాట్లాడారు. ధరణి ఆసరా చేసుకుని రెవెన్యూ అధికారులు అమాయక రైతాంగాన్ని, పేద దళిత బలహీన వర్గాల రైతులను టార్గెట్ చేసుకొని లంచాలు దండుకొంటూ పబ్బం గడుపుతున్నారని ఇది ఎంతవరకు క్షమించరానిదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల భూ సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

సిసి రోడ్ల నిర్మాణానికి జడ్పీటీసీ భూమి పూజ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో సోమవారం జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ జెడ్పి ఫండ్ నుంచి మంజూరు అయిన 15 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న గ్రామాలలో చినుకు రోడ్లుపడితే చిత్తడిగా మారుతాయని వాటివల్ల ప్రజల రోగాల బారిన పడతారని అందుకోసం సిసి రోడ్ల నిర్మాణం పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, ఉపసర్పంచ్ జగన్ ,వార్డు సభ్యులు పుట్టాచిన్నయ్య, సాజిత బెగం ,మారేడు వెంకటయ్య, కొల్లే ఈశ్వర్ ,కాకం బాలమ్మ ,బిఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు ఎండి నిరంజన్, కొలే స్వామి, పరుశరాముడు, ఉదయకుమార్ ,రాజు ,నిరంజన్ పాల్గొన్నారు.

శివస్వాములకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

శ్రీశైలం ఉత్తర ద్వారంగా ఖ్యాతిగాంచి ప్రజ్వరిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో పాదయాత్రగా వెళ్లు శివ మాలాధారణ చేసిన స్వాములకు ప్రత్యేకంగా అన్నదానం ఏర్పాటు చేశామని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క సదుపాయాన్ని శివ స్వాములు సమయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావు కోరారు. మరిన్ని వివరాలకు 9959057424 మరియు 9440562460 నెంబర్లకు ఫోను ద్వారా సంప్రదించాలని వారు కోరారు.

నేడు బాచారం గ్రామంలో గ్రామ సభ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి అమ్లెట్ గ్రామమైన బాచారం గ్రామంలో నేడు మంగళవారం ఉదయం 9 గంటలకు స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించడం జరుగుతుందని గ్రామపంచాయతీ సెక్రటరీ నాగ శేషు ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామ సభలో బాచారం గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు నిమిత్తం నిర్వహిస్తునమని గ్రామ సభకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువకులు ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గ్రామ పంచాయితీ భవనం ప్రారంభం

కందనూలు : గుడ్ మార్నింగ్ నాగర్ కర్నూల్ " కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని చందుబట్ల గ్రామంలో ఇంటింటికీ పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి , కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి , అనంతరం గ్రామంలో డా.బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు, సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం గ్రామంలో అన్ని కాలనీలలో పర్యటించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేవా అని తెలుసుకునేందుకే గుడ్ మార్నింగ్ నాగర్ కర్నూల్ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో, పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలి



కందనూలు : జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయాన్ని ఎన్‌పిఆర్‌డి, వికలాంగుల సంఘం నాయకులు సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ మాట్లాడుతూ, వికలాంగుల పెన్షన్ లపై ఆంక్షలు విధించిన జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వికలాంగుల కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, లబ్దిదారులకు వెంటనే నగదు సహాయం అందజేయాలని కోరారు. స్వయం ఉపాధి రుణాలు అందజేయాలని, వికలాంగుల పెన్షన్ 10వేల రూపాయలకు పెంచాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి వికలాంగుల సంఘం గౌరవాధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు దార్ల శ్రీనివాసులు, గనిమొని ఆంజనేయులు, స్వామి, మహేష్, తిరుపతమ్మ, శశిధర్ శర్మ, ప్రభాకర్, వల్లమ్మ, పాల్గొన్నారు.

రెపటి నుంచి 'మన ఊరు మన బడి'

- ప్రభుత్వ విద్యాలయాలు కొత్త కాంతులు
- విద్యార్థుల్లో ఉత్సాహం
- మౌలిక వసతులతో సిద్ధమైన పాఠశాలలు



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు.. మన బడి' కార్యక్రమం లో భాగంగా పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసిన 30 పాఠశాలలు జిల్లాలో ఫిబ్రవరి 1వ తేదీన ప్రారంభోత్సవాలకు వేదిక కానున్నది. మన ఊరు మనబడి ద్వారా పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్పులు చేకూరాయి. దృఢ సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు.. మన బడి' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 290 స్కూళ్లలో పనులు చేపట్టారు. ఇందుకుగాను 75.84 కోట్ల నిధులను మంజూరు చేయగా ఇప్పటికే ఎంపిక చేసిన 30 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన పండుగ వాతావరణం లో పాఠశాలలను ప్రారంభం చేయనున్నారు. 'మన ఊరు.. మన బడి' కార్యక్రమాన్ని ఫిబ్రవరి ఒకటోవ తేదీన ప్రారంబి ంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎంపిక చేసిన 30 పాఠశాలల్లో ఆదర్శంగా అభివృద్ధి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు జిల్లా యంత్రాంగం.

75.84 కోట్లు రూపాయలతో అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా మన ఊరు మన బడి పథకం అమలుకు 75.84 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయి. మొదటి విడుతలో భాగంగా 290 స్కూళ్లను అభివృద్ధి చేసేలా దేశంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న పాఠశాలలుగా నాగర్ కర్నూలు జిల్లాలో స్కూళ్లను తీర్చిదిద్దాలనే కృతనిశ్చయంతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ల పర్యవేక్షణతో స్కూళ్ల చేపట్టిన పనులను అధికారులు పలుమార్లు సందర్శించి, మరింత మెరుగ్గా 'మన ఊరు- మన బడి' పనులను పూర్తి చేయిస్తున్నారు.

ప్రారంభం కానున్న పాఠశాలలివే

ప్రాథమిక పాఠశాల గగ్గలపల్లి, పిఎస్ మాచారం, పిఎస్ జంగామారెడ్డి పల్లి, ఎంపీపీ ఎస్ బల్మూర్, ఎంపీపీ ఎస్ మంగనూరు, ఎంపీపీ ఎస్ బాలికల నంది వడ్డేమాన్, పి ఎస్ ఎల్లికల్, ఎంపీపీ ఎస్ లింగసానిపల్లి, ఎంపీపీ ఎస్ చుక్కాయిపల్లి, పిఎస్ దత్తారం, పిఎస్ సంజయ్ నగర్ కాలనీ నాగర్ కర్నూల్, పిఎస్ గవర్నమెంట్ జ్యోతి నాయక్ తండా, పిఎస్ మారేడుగు, ఎంపీపీ ఎస్ పెద్ద కార్వాముల, పిఎస్ జెట్ప్రోలు పేట, పిఎస్ బలంపల్లి, పిఎస్ మేడిపూర్, ఎంపీపీ ఎస్ మరికల్, పిఎస్ ఎదేరేవల్లి, పిఎస్ పెనిమిళ్ళ, పిఎస్ ఉర్కొండ, పిఎస్ రేవల్లి, పీఎస్ కొండారెడ్డిపల్లి, పిఎస్ బాయ్స్ వంగూర్, పిఎస్ వెల్దండ, పి ఎస్ కోట్రా, పిఎస్ చారగొండ, పిఎస్ రేకులపల్లి,పియస్ వెల్కట్ట, పిఎస్ తిమ్మాజిపేట.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



మా పాఠశాలలో 12 రకాల మౌలిక వసతులు కల్పించి, అందుబాటులోకి తీసుకరావడం చాలా సంతోషంగా ఉంది.ఆహ్లాదకరమైన వాతావరణంలో తరగతి గదులు,నూతన ఫర్నిచర్ ఏర్పాటు చేయడం విద్యుత్తు ఫ్యాన్లు, లైట్లు, మూత్రశాలలు ఆధునికరించడం రాష్ట్ర ప్రభుత్వానికి మా పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– సాయి ప్రభ ప్రధానోపాధ్యాయురాలు
ప్రాథమిక పాఠశాల మేడి పూర్

ఏసీబీకి పట్టిబడ్డ డిప్యూటీ తహసీల్దార్

నవతెలంగాణ- కోడేరు



నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పది వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం అడ్డంగా దొరికిపోయారు.మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన రైతు చీకిరాల నాగేంద్రం తెలిపిన వివరాల ప్రకారం రేకులపల్లి శివారులో గల రాజాపూర్ గ్రామానికి చెందిన వెంకయ్య పై ఉన్న ఎకరా 12 గంటలు (సర్వే నెంబర్లు 3/ఏ4గుంటలు, 4/ఏ 4 గుంటలు, 180/2ఏ 10 గుంటలు, 180/3ఏ 10 గుంటలు, 180/4ఏ/3 24 గుంటలు) గల భూమిని అతని కుమారుడైన సాయిబాబుపై విరాసత్ చేసేందుకు 16 తారీకు 7వ నెల 2022 సంవత్సర నాడు దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వోను కలిశారు. అయితే అ దరఖాస్తు కాగితాలను డిప్యూటీ తహసిల్దార్ కు అప్పగించండని ఎమ్మార్వో సూచించారు. అ దరఖాస్తు కాగితాలను డిప్యూటీ తహసిల్దార్‌కు ఇచ్చారు. అయితే అప్పటినుంచి ఇప్పటి వరకూ డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తం కాలయాపన సాగిస్తూ పని పూర్తి చేయలేదు. చేసేదేమీ లేక బాధిత రైతు జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో రెండుసార్లు ఫిర్యాదు చేశాడు.ఉన్నత అధికారులు ఎమ్మార్వోను మరియు డిప్యూటీ తహసీల్దారును అ భూమిని విరాసత్ చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ బాధిత రైతు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసిన పని పూర్తి కాలేదు. చివరికి డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం గత 20 రోజుల క్రితం రూ.15 వేలు ఇస్తేనే పని పూర్తవుతుందని తెలపడంతో బాధిత రైతు పథకం ప్రకారం ఏసీబీ అధికారులను సంప్రదించినట్టు తెలిపాడు. అయితే రూ. 15వేల ఇవ్వలేమని బాధిత రైతు తెలపడంతో పదివేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకుని సోమవారం తహసీల్దార్ కార్యాలయం పక్కలో గల ఓ గల్లీలో డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం పదివేల రూపాయలు లంచం తీసుకున్నాడు.బాధిత రైతు పథకం ప్రకారం ఏసీబీ అధికారులకు తెలపగా అధికారులు వెంటనే డిప్యూటీ తహసీల్దార్ పై దాడులు నిర్వహించారు. విచారణ పూర్తయిన అనంతరం నాంపల్లి కోర్టులో హాజరు పరచనున్నట్టు ఆయన తెలిపారు.అనంతరం ఏసీబీ, డిఎస్పి బి. శ్రీకష్ణ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ అధికారులు ఎవరైనా లంచం తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఎవరైనా అధికారులు లంచాలకు పాల్పడితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీబీ అధికారులు పి. లింగస్వామి ఏసీబీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌నగర్ డి వెంకట్రావు, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ నల్గొండ 10 మంది సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరణ : అదనపు కలెక్టర్ మోతిలాల్

నవతెలంగాణ- కందనూలు



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదు దారుల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ జిల్లా అధికారులకు ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో ఆయన ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అధికారులతో కలిసి ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ సర్వజనులహితం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన కొనియాడారు.అనంతరం అదనపు కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల దరఖాస్తులను ఆయన స్వీకరించారు. పెన్షన్లను సంబంధించిన దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు మొత్తం 35 దరఖాస్తులను ఆయన స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘానికి ఒక ఎకరం ప్రభుత్వ స్థలం కేటాయించాలని జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రావు, సభ్యులు ఖాజమైనుద్దీన్, తిరుపతయ్య లు అదనపు కలెక్టరుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ భూపాల్ రెడ్డి, డిఆర్డిఓ నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ వర్ధంతి

కందనూలు : మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి విద్యార్థులకు ఎంతో అవసరమని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా గాంధీ స్మారక నిధి కోటి హైదరాబాద్, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతిని నిర్వహించారు.అంతకుముందు మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి .రామకృష్ణ, కార్యదర్శి సంపత్ కుమార్ ఆర్గనైజర్ అనిత స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు లలిత ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కందనూలు : స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన మహనీయులు మహాత్మా గాంధీ పోరాటాలు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల్ నరసింహ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి వర్ధంతి, సందర్భంగా ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో.సిపిఐ నాగర్ కర్నూలు రాష్ట్ర సమితి సభ్యులు కే.కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా వర్గ సభ్యులు టి నరసింహ, పి విజయుడు, కే యేసయ్య, ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, బోల్లెద్దుల శ్రీనివాసులు, పి కృష్ణ జి, డి,బాలమురళీకృష్ణ, బండి లక్ష్మీపతి, లట్టుపల్లి శ్రీనివాసులు, మొగ్గ నాగన్న, పులిజాల పరశురాములు, గడ్డం శ్రీనివాసులు, పాల్గొన్నారు.

కందనూలు :గాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతి పిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,కార్యక్రమంలో కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు, విశ్రాంత ఉద్యోగుల మండల అధ్యక్షులు జె. రామచంద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ,మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, వెంకట శెట్టి, కృష్ణయ్య జానకి రాములు, అనురాధ పాల్గొన్నారు

తిమ్మాజిపేట : తిమ్మాజీపేటలో గాంధీ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, స్థానిక యువకులు పూలమాలలు వేసి ఎ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బద్రీ నారాయణ, నరసింహస్వామి, సాయి శంకర్, యశ్వంత్, నాయకులు స్వామి, ఆనంద్ చారి, గుణవర్ధన్, చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు, పలువురు యువకులు పాల్గొన్నారు.

తాడూర్ : తాడూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో వివిధ పాఠశాలలో గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

వంగూరు : మాత్మ గాంధీ అహింస పేరుతో ప్రపంచంలోనే అందరి జీవితాలలో మార్పు తెచ్చిన ఘనత మాత్మ గాంధీజీ ది అని సర్పంచ్ అక్కి లావణ్య అన్నారు. సోమవారం మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రామపంచాయతీ ఆవరణంలోపూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎల్ల గౌడ్ డాక్టర్లు హరికుమార్ సిహెచ్ ఓ సుధాకర్ రాణమ్మ ఏఎన్ఎములు వెంకటమ్మ చంద్రకళ లక్ష్మీదేవి సందీపు రాకేష్ ఆశ వర్కర్లు చంద్రకళ అనసూయ జ్యోతి వసంత పద్మ సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట్ రూరల్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం అచ్చంపేట ప్రజావాణిలో మౌనం పాటించి నివాళులు అర్పించిన ఆర్డిఓ పాండు నాయక్ ,తహసీల్దార్ కృష్ణయ్యలు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఎపీఓ విజయ, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మణెమ్మ, ఆర్ఐ కృష్ణాజీ, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, టైపిస్టు మల్లికార్జున్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలకపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితో ముందుకు వెళ్దామని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని మండల సమావేశం గాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దారు తబితా రాణి ఎంపీడీవో చెన్నమ్మ ఎంపీ ఓ వెంకట్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటినుంచి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

తిరుపతిగా గత 400 సంవత్సరాల నుండి పేరుగాంచిన దేవాలయం. ఈ దేవాలయం పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిరుమలాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీదేవి భూదేవి నీల సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం. నేటి నుండి బ్రహ్మోత్స వాలు ప్రారంభం. 30వ తేదీన అంకురార్పణ, 31వ తేదీన గజవాహన సేవ, ఫిబ్రవరి 1వ తేదీన శేషవాహన సేవ, 2 వ తేదీన హనుమంత్ వాహన సేవ, 3 తేదీన గరుడ వాహన సేవ,4 వ తేదీన కళ్యాణ మహోత్సవం 5 వ తేదీ న రథోత్సవం,6 అశ్వవాహన సేవ7 వ తేదీన హంస వాహన సేవ జరుగుతుందని ఆలయ గౌరవ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ సత్యం తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ పాలనలోని ప్రజా వ్యతిరేక విధానాలను దేశంలోని గడప గడపకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకే హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా డీసిసి అధ్యక్షులు డాక్టర్ సి. వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని ఉమామహేశ్వర ఆలయంలో నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి లతో కలసి యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ సి. వంశీకృష్ణ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు డాక్టర్ మల్లిఖార్జున కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర పీసీసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోని గ్రామ గ్రామానికి, ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి చేయ్యి చెయ్యి కలిపి కాంగ్రేసు పార్టీ విధి విధానాలను, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అలాగే రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజలపై మోయలేని విధంగా విధిస్తున్న పన్నుల భారాన్ని తీసుకుపోవడమే కాక గతంలో కాంగ్రేసు పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో దాదాపు 60 రోజులు అనగా 2 నెలల పాటు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట నియోజక వర్గంలో చేపట్టుతున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్లకు రుణ సౌకర్యం కల్పించాలి.

వంగూరు : ఫోటోగ్రాఫర్లను గుర్తించి ప్రభుత్వం రుణ సౌకర్యం కల్పించాలని కల్వకుర్తి ఫోటో డివిజన్ అధ్యక్షులు రంగినేని రవి అన్నారు. సోమవారం వంగూరు మండల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి నుంచి మొదలుకుంటే తెలంగాణ మొత్తంలో 40 వేల కుటుంబాలు ఫోటోగ్రాఫర్ వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని, ప్రస్తుత కాలంలో టెక్నాలజీ పేరుతో స్మార్ట్ ఫోన్స్ రావడంతో ఫోటోగ్రాఫర్ వృత్తి నమ్ముకున్న వారి జీవితాలు తార్మారు అయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వేరే పని చెయ్యలేక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు లేకపోలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఫోటోగ్రాఫర్లకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఐకేపీ వీఓఏలా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఉద్యోగులు ఎవరైనా ఉన్నారంటే కేవలం కేవలం ఐకేపీ వీవోఏలని అన్నారు. మరొకవైపు ధరలు ఆకాశాన్ని అందుతుంటే వేతనాలు మాత్రం తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీవోఎలకు ఇచ్చిన హమీని వెంటనే నిలుపుకోవాలన్నారు. అసెంబ్లీలో తమ సమస్యల పట్ల ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలని కోరారు. లేదంటే చలో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సుమలత ప్రధాన కార్యదర్శి దామోదర చారి ఉపాధ్యక్షురాలు సుమతి, అంజి , జులేఖ రామస్వామి , అఖిల తిరుపతమ్మ , అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

రజకులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.

వంగూరు : తెలంగాణలో రజకులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంకు సురేందర్ అన్నారు. సోమవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్గొని మాట్లాడారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రజకులకు వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలలో రజకుల సంక్షేమానికి ఏర్పాటు చేసినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా నిధులు కేటాయించి ఆర్థికంగా రాజకీయంగా ఎదిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల నవీన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతి ఔన్నత్యాన్ని చాటాలి : పెబ్బేటి మల్లికార్జున్

నవతెలంగాణ - తాడూరు

తెనుగొళ్లజాతి ఔన్నత్యాన్ని చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెనుగొళ్ల జిల్లా భవన సాధన కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. సోమవారం తాడూర్ మండల కేంద్రంలో జిల్లా భవన సాధన కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ మల్లయ్య మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యార రమేష్, అడ్వకేట్ గొర్ల శ్రీనివాస్, మత్స్య సహకార సంఘం నాగర్ కర్నూల్ మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణలతో పాటు కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న తెలుగు కులం ఆర్థిక సామాజిక, విద్యా రంగాలలో వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెనుగొళ్ల జిల్లా భవనం నిర్మించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఈ భవన నిర్మాణానికి ప్రతి తెనుగు బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. విద్యాపరంగా ముందున్నప్పుడే జాతి అభివృద్ధి సాధ్యంవుతుందని తెలిపారు. త్వరలోనే తెలుగొళ్ల భవన సాధన కమిటీని వేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సందు యాదగిరి గొడుగు సహదేవుడు యానమోని తిరుపతయ్య గూళ్ళ చెన్నకేశవులు శివయ్య పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతిని ఉపయోగిస్తున్న రైతులు

నవతెలంగాణ -బల్మూరు

డ్రమ్ సీడర్ పద్ధతిని మండలంలోని రైతులు ఉపయోగించడం తెలుసుకుంటున్నారని ఏవో మహేష్ అన్నారు. బల్మూర్ గ్రామ రైతు హరి కృష్ణ పొలం లో డ్రం సీడ ర్ పద్ధతిలో వరి విత్తనం వేయడం పైన ప్రదర్శన నిర్వహించారు. ఈ పద్ధతిలో నాట్లు వేసే విధానం తో పోల్చితే సగం విత్తనము సరిపోతుంది, నాట్లు వేయడానికిని కూలీల అవసరం మరియు కర్చు ఉండదు, ఒక రోజులో 8 ఎకరాలు ఒక వ్యక్తి విత్తనాలు వేసుకోవచ్చు. పెట్టుబడి కర్చు 5 వేల వరకు తగ్గించుకోవచ్చు .ఈ క్షేత్ర ప్రదర్శన లో ఏ ఈ ఓ పవన్ కుమార్ వ్యవసాయ అధికారి మహేష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రం విడుదల

కందనూలు : జర్నలిస్టులపై జరుగుతున్న వేధి ంపులు, దాడులను నివారించేందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వాలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి మాదిగ, మాదిగ ఉపకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ పిలుపు నిచ్చాడు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని ఒక ఒక ప్రైవేట్ ఆవరణంలో మాదిగ, మాదిగ ఉప కులాల జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ వృత్తి నిర్వహణలో అవినీతి, అక్రమాలు, భూకాబ్జాలకు సంబంధి ంచిన వార్తలు రాస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ బెదిరింపులు,దాడులకు దిగుతున్నారని ఇలాంటి దాడులను తిప్పి కొట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మాదిగ, మాదిగ ఉప కులాల ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఒక రోజు నిరసన దీక్షకు నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్న మాదిగ,మాదిగ ఉపకులాలు తరలివచ్చి నిరసన దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపల్లి రాజేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటేపాగ హుస్సేన్, పానుగంటి సురేందర్,రాష్ట్ర కార్యదర్శి అంకగళ్ల కర్ణాకర్,రవీంద్ర ప్రసాద్,సిటిజన్ న్యూస్ సీఈవో గంధం రవికుమార్,టి మీడియా స్టాఫ్ రిపోర్టర్ శ్యామ్ మాదిగ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
మంగళవారం 31 జనవరి 2023



'ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి'

నవతెలంగణ - ధరూర్

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు , తహసీల్దారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సంద˘ర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 58 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై 41 , ఆసరా పింఛన్లు 12, ఇతర సమస్యలకు సంబంధించి 5 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ , ఆర్డీఓ రాములు , ఏవో యాదగిరి పాల్గొన్నారు.



వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ నారాయణపేట టౌన్

రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కే. కాశప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పార్క్ ముందు వికలాంగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కాశప్ప మాట్లాడుతూ వికలాంగులకు రు.10,000 నెలకు పెన్షన్ ఇవ్వాలని, ఆదయ పరిమితిని తీసుకొచ్చిన జీవో నంబర్ 17 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ప్రతి ఒక్క వికలాంగులకు దళిత బంధు పథకం లో ఐదు శాతం యూనిట్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు కేటాయించాలని అన్నారు. వికలాంగులకు వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలని కోరారు. జిల్లా కార్యదర్శి రాధమ్మ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వికలాంగుల వివాహ ప్రోత్సహకాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో డిప్యూటీ తాసిల్దార్ నారాయణకు వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నుండి వికలాంగులు పాల్గొన్నారు.

నేడు మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎస్ఈ కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించే ధర్నాకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మిషన్ భగీరథ కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి నరసింహ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బలరాం మాట్లాడుతూ మెగా కంపెనీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరికి గురి చేస్తుందని విమర్శించారు. ఫిబ్రవరి 6న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే ధర్నాకు మిషన్ భగీరథ కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు నరసింహ, మిషన్ భగీరథ కార్మిక సంఘం నాయకులు చౌడప్ప, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- ఊట్కూర్

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన ఉట్కూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అభిమానులు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

చౌరస్తాల్లో విస్తీర్ణ సుందరీకరణ పనులకు శంకుస్థాపన



నవ తెలంగాణ- కొల్లాపూర్

బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా సుందరీకరణ,జంక్షన్ విస్తరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీ రం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా సుందరీకరణ,జంక్షన్ విస్తరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కొల్లాపూర్ మున్సిపాలిటి అభివృద్ధికి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ 10 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేశార అందులో భాగంగా కొల్లాపూర్ పట్టణంలో రెండు కోట్ల రూపాయల నిధులను జంక్షన్ల సుందరీకరణ ,విస్తరణ కోసం కేటాయించడం జరిగిందిముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధిలో దూసుకువెళ్తుందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.గత నాయకులు నిర్లక్ష్యం వల్లనే ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి కొల్లాపూర్ ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు, ప్రజాప్రతినిధులు,అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత గాంధీజీ వర్ధంతి

నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణ పరిధిలో మున్సిపాలిటీ కార్యాలయ నందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితను సత్కరించుకున్న ప్రజా ప్రతినిధులు అధికారులు కుల, మత, వర్గాలకు అతీతంగా సర్వజనుల హితమే తన మతమని చాటిన మహాత్మా గాంధీ ఆదర్శాలు అని వారు అన్నారు చైర్మన్ మాట్లాడుతూ దేశ సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించిన మహాత్మా గాంధీ సత్యం, అహింస, మార్గాల ద్వారా భారతదేశం కు స్వాతంత్ర్యం సిద్ధించిందని వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. అనంతరం ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాల నర్సింహులు, మాట్లాడుతూ కౌన్సిలర్లు మరియు కార్యాలయ సిబ్బందితో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్స్ పుష్ప జాతీయ కుష్టు రోగ నివారణ దినోత్సవం సందర్భంగా కుష్టు రోగుల పట్ల అంటరానితనం వివక్ష చూయించారదని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు ,మేనేజర్ రాజేష్ కుమార్ ,బీ ఆర్ ఎస్ నాయకులు ఖాజా మొయినుద్దీన్ ,నేసే వెంకటేష్ ,ఉప్పరి చందు , మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న ,జూనియర్ అసిస్టెంట్లు విజయ్ , పవన్,స్టాఫ్ నర్స్ పుష్ప ఆశా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

వైఎస్ఆర్ టిపి పార్టీలో చేరికలు

నవ తెలంగాణ వెల్దండ

వైఎస్ఆర్ టిపి కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ చీమర్ల అర్జున్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని కుందారం తండా గ్రామ పంచాయితీ కి చెందిన పలువురు నాయకులు వైఎస్ఆర్ సంక్షేమ పథకాలు మళ్లీ రావాలని అవి షర్మిలమ్మ ద్వారానే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికారం ద్వారానే సాధ్యపడుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీ నుండి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు రాజు నాయక్, సంతోష్ నాయక్, పవన్ నాయక్,గోపినాయక్,పాండు నాయక్,సిద్దు నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణిలో 04 ఫిర్యాదులు

నవ తెలంగాణ - కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 04 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

ఫిబ్రవరిలో పోడు భూముల పట్టాల పంపిణీ

• రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగణ - ధరూర్

ఫిబ్రవరి వరి నెలలో పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, ఆయిల్ పామ్, టీచర్ ల బదిలీలు, జి.ఓ. 58, 59 లపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, పెద్ద



ఎత్తున చర్చ జరిగి సబ్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను కొలిక్కి తీసుకొని రావడం జరిగిందన్నారు. ఇంచ్ భూమి కూడా ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. (గామాలలో ప్రజాప్రతినిధులు, అన్ని పక్షాల ప్రతినిధులతో తదుపరి గ్రామాలో అటవీ సంరక్షణకు కట్టుబడి ఉండేలా, తదుపరి ఆక్రమణ కాకుండా తీర్మానం చేయాలని ఆయన తెలిపారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రోజుల్లో ఎస్.డీఎల్.సీ నుంచి వచ్చిన దరఖాస్తుల పై తుది నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ లను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటి వెలుగు, టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ, మన ఊరు మన బడి, ఆయిల్ పామ్ సాగు అంశాల పై కలెక్టర్ లతో సీఎస్ చర్చించారు. కంటి వెలుగు శిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 12,81,774 మందికి కంటి పరీక్ష లు నిర్వహించారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, జిల్లాలో టీచర్ల బదిలీలు పదోన్నతులకు సంబంధించి సినియార్టి జాబితా, ఖాళీల జాబితా ఆన్ లైన్ లో నమోదు చేసామని తెలిపారు. జిల్లా లో కంటి వెలుగు కార్యక్రమాలు ఏ సమస్య లేకుండా ప్రతి రోజు క్యాంపు నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ వీడియో సమావేశంలో డీఈఓ సిరాజుద్దీన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శశి కళ, డాక్టర్ సిద్దప్ప, శ్రవంతి, ఉద్యాన వన శాఖ అధికారి అక్బర్, ఆర్ అండ్ బి ప్రగతి, సంభందిత అధికారులు, తదితరులు

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ - ధరూర్

కంటివెలుగు కార్యక్రమాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు అందరు కంటి వెలుగు ప్రత్యేక క్యాంప్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. సమాజంలో ఉన్నత మైన వృత్తి జర్నలిజం అని వృత్తిలో భాగంగా పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో (25) టీం ల ద్వారా కంటివెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ చెన్నమ్మ ముందుగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటివెలుగు కార్యక్రమములో మొత్తం 146 మందికి పరీక్షలు నిర్వహించగా 83 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ ఎం హెచ్ ఓ డాక్టర్ శశికళ , జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న ప్రారంబోత్సవానికి ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవతెలంగణ- ధరూర్

మన ఊరు మన బడి పనులు పూర్తయిన పాఠశాలలను ఫిబ్రవరి 1న ప్రారంబోత్సవానికి ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు డీఈఒలు, ఎఇల , విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1 న ప్రారంబోత్సవానికి సంబంధించిన మన ఊరు మనబడి పైలెట్ స్కూల్లో వాటి డ్యూయల్ డేస్క, గ్రీన్ చాక్ బోర్డులు మరమ్మత్తులు ఎలక్ట్రిసిటీ సౌకర్యం, ల్యాండ్ స్కేటింగ్ కాంపౌండ్ పనులు పూర్తయినవి, ప్రోగ్రెస్ లో ఉన్నవి, ఒకవేళ పూర్తికాని యెడల ఈరోజు రేపు రెండు రోజుల్లో పనులు మొత్తం పూర్తి చేసి ప్రారంబోత్సవం అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

24 మోడల్ పాఠశాలలు మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా పూర్తయిన పాఠశాలలను పండుగ వాతావ రణంలో ప్రారంభం చేసేందుకు ఏర్పాటు చెయ్యాలన్నారు .ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా మొక్కలు నాటించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్,డిఈఓ సిరాజ్జుద్దిన్,పంచాయతి రాజ్ ఎస్సి , డీఈలు రవీందర్, ఆంజనేయులు , సలాము , డి.శ్రీనివాస్ , ఏఇలు, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ , సంబందిత సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహన్, ఆర్ డి ఓ రాములు, జిల్లా అధికారులు ఉన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ : సీఐటీయూ



నవతెలంగాణ - ధరూర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి జోగులాంబ గద్వాల జిల్లా సిఐటియు ఆఫీసర్ సమావేశము జరిగినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని 2020లో మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబట్టేందుకు మూడు వ్యవసాయ చట్టాల తో పాటు 2020 విద్యుత్ సవరణ బిల్లు తీసుకురావడం జరిగిందన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులు ఉద్యమించి వెనకున్నట్టే ప్రయత్నం చేశారని దీనితోపాటు ఎన్నో సంవత్సరాల తరబడి కోట్లాదిమంది కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను లేబర్ కోడ్ల పేరుతో సవరణ చేసి కార్మిక వర్గాన్ని కార్మిక వర్గ శ్రమను ఈ దేశంలో ఉన్నటువంటి పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని అదే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తుందని, పౌర హక్కులను స్వేచ్ఛను అణిచివేస్తుందని మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగం తార స్థాయి చేరిపోయిందని ఉపాధి లేకపోవడంతో ఆకలి చావులు ఎక్కువయ్యాయని వలస కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా తయారైందని దేశ మొత్తం ఆర్థిక సంక్షోభంలో కోరుకుపోతూ రూపాయి విలువ పతనమవుతుందని మండిపడ్డారు. దీని నుంచి దేశ ప్రజలను మళ్లించేందుకు మతం పేరుతో జాతీయత పేరుతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని దీని దేశ కార్మిక వర్గం రైతులు ప్రజలు గమనించాలని ఒకపక్క దేశంలో ఉన్నటువంటి పెట్టుబడుదారులు దేశ సంపదను కొల్లగొడుతూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని అలాంటివారు పెద్దమనుషులుగా చలనమాలవుతున్నారని సామాన్య ప్రజలను విపరీతంగా పన్నుల భారం మొత్తం ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని గుర్తుచేశారు. ఇది యావత్తు ప్రజలు గమనించి ఏప్రిల్ 5న లక్షలాది మందితో ఢిల్లీలో జరగబోయే రైతు సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి జిల్లా కార్యదర్శి వీవీనరసింహ జిల్లా నాయకులు ఉప్పేరు నరసింహ, వి ఘటన వెంకటేశ్వర్లు, బి నరసింహ, కే నరసింహ బి రాములు డ్యామంజి తదితరులు పాల్గొన్నారు

'యశోద ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్టు చేయాలి'

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటున్నానని మోసం చేసి యశోద ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని సోమవారం దామరగిద్ద మండల కేంద్రంలో దళిత ప్రజాసంగాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుమల గిద్ద గోపాల్ మాట్లాడుతూ దామరగిద్ద మండలం గత్ప గ్రామానికి చెందిన దళితురాలైన యశోద అనే అమ్మాయిని మోసం చేసిన సుదర్శన్ రెడ్డిని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. దళిత అమ్మాయి యశోద టిటిసి టేట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినికి ముందు ఎంతో భవిష్యత్తు ఉన్న అమ్మాయిని శారీరకంగా అనుభవించి తన కోరిక తీరిన వెంటనే మోసం చేసినందువలన అమ్మాయి పురుగుల మందు సేవించి మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులానికి చెందిన సుదర్శన్ రెడ్డినీ పెళ్లి చేసుకోమని అడిగేసరికి దళితులు అనే పేరుతో అమ్మాయిని కించపరిచి వదిలేశాడు అని మనస్థాపం చెంది అమ్మాయి మరణించిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులను అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. రాస్తారోకో దగ్గరకు స్థానిక ఎస్సై శ్రీనివాస్ చేరుకొని సుదర్శన్ రెడ్డిని రెండు రోజులలో అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ



కార్యక్రమంలో డిబిఎస్యు జిల్లా కార్యదర్శి చిన్నయ్య, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు హనుమంతు, మహిళల సంఘర్షణ సమితి జిల్లా కన్వీనర్ ఈశ్వరమ్ రమేష్, భూమిక హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ నాగమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటప్ప, బాధ్యత కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు భీమమ్మ, హనుమంతు, దళిత ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ కి నివాళి..

వెల్దండ : వెల్దండ మండల కేంద్రలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని వేడుకలు ఆర్యవైశ్య మహాసభ , వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు , వెల్దండ గ్రామ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు వావిళ్ళ సంజీవ్ యాదవ్ లు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యము , అహింస సిద్ధాంతాలతో సహాయ నిరాకరణ సత్యాగ్రహం దిక్షల్తో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కన్వీనర్ భాస్కరరావు ,మండల రెడ్డి సేవసమితి అధ్యక్షులు వై కృష్ణారెడ్డి , ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు , మండల వాసవి క్లబ్ అధ్యక్షులు బాదం పాండు , సక్కుబాయి , పూరి శివకుమార్ , జూలూరు కిరణ్ , రాజు యాదవ్ , అలి , సమీర్ బాబా ఉన్నారు.

ఉత్తనూర్‌లో బండ లాగుడు పోటీలు

నవతెలంగాణ - అయిజ

ధన్వంతరి వెంకటేశ్వర స్వామి వారి కమిటీ ఆధ్వర్యంలో అయిజ మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ బీఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిషోర్ బండలాగుడు పోటీలకు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గౌతమ్ రెడ్డి ఆర్. కిషోర్‌ని సన్మానించారు. అనంతరం దగ్గుపాటి తిరుమల్ ఆహ్వానం మేరకు ఆయన స్వగృహంలో విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుందరాజు , ఏలీయాజార్ ,ఆనంద్ ,ప్రభాకర్ ,శాస్త్రి ముని , భాస్కర్ , కార్తీక్ , సంపత్ ,సురేష్ , మెసేక్ , జీవన్ , వీరేష్ ,రాజు ,మల్లేష్ , లక్ష్మణ ,హిజ్రాయిల్ ,ధావిడ్ , పురుషోత్తం , పాండు ,విజయ్,కిషోర్ అన్న యువసైన్యం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ,శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ- గట్టు

గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచర్ల శ్రీధర్ గౌడ్ గని మర్యాదపూర్వకంగా కలిసి గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మిట్ట దొడ్డి సర్పంచ్ సెడ్రిక్,మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప, పరమేశ్,దానప్ప తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగణ ధరూర్

ధరూర్ మండలం రైతు వేదికలో నిర్వహిస్తున్న కంటి వెలుగు 2కార్యక్రమానికి స్థానిక గ్రామ ప్రజలు హాజరవుతున్నారు. ఇంకా చాలామంది హాజరు కావలసి ఉన్నది అందరూ హాజరుకావాలని డాక్టర్ సౌజన్య ఆనందం మరియు సూపర్వైజర్ హిరియానాయక్ ఆప్తమాలజిస్ట్ రియాజూ తెలియచేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం చంద్రకళ లలిత స్థానిక ఆశా వర్కర్లు డాటా ఎంట్రీ ఆపరేటర్ ఎర్రన్న పాల్గొన్నారు. కురుమయ్య హిరియనాయక్ నాయక్ ,ధరూరు ప్రజలందరూ ఈ అవకాశాన్ని వాడుకొని సకాలంలో సెంటరుకు రావాలని తెలిపారు.

రోగులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ - నర్వ

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం నర్వ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎంపిపి జయరాములు,వైస్ ఎంపిపి వీనావతి బి ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రికి వస్తున్న వివిధ రకాల రోగులకు మెరుగైన చికిత్స అందిస్తూ వారికి ధైర్యాన్ని తెలుపాలని వైద్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి,వైస్ చైర్మన్ లక్ష్మణ్,మండల నాయకులు కిరణ్ ప్రకాష్ రెడ్డి,చిన్నయ్య,ఆయాగ్రామాల సర్పంచు లు అరవింద్ రెడ్డి,చిన్నారెడ్డి,నాగిరెడ్డి,ఎంపిటిసి లు,బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి కరెంట్ కట్



నవతెలంగాణ కొల్లాపూర్

తహసీల్దార్ కార్యాలయానికి విద్యుత్ కట్ చేయడంతో సోమవారం నిలిచిపోయిన ధరణి రిజిస్ట్రేషన్ లు తహసీల్దార్ కార్యాలయం సంబంధించి గత కొన్ని నెలలుగా కరెంటు బకాయిలు లక్ష ఇరవై వేల రూపాయలు చెల్లించకపోవడంతో కరెంటు కట్ చేయడం జరిగింది ధరణి భూముల మార్పిడి రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు వచ్చిన అనేక గ్రామాల నుండి రైతులు పనులు వదిలేసుకుని సాయంత్రం దాకా అడికాపులు కాచారు కరెంట్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో తిరిగి వెళ్ళిపోయారు రేపు ఇదే పరిస్థితి అయితే ఏంటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. తహసీల్దార్ వి రమేష్ వివరణ కోరగా ఆర్డిఓ కార్యాలయానికి సమాచారం ఇచ్చాం ఎస్ టి ఓ లో బిల్ చేయించాం విద్యుత్ అధికారులకు త్వరలో మీ అకౌంట్లోకి వస్తుందని చెప్పినా కానీ డిపార్ట్మెంట్ వాళ్ళు వినలేదు.

సజావుగా సాగిన కౌన్సిల్ సాధారణ సమావేశం

నవతెలంగాణ - అయిజ

అయిజ పురపాలక సంఘం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం రోజున మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు.పట్టణాభివృద్ధికి సంబంధించి 10 అంశాలను సమావేశంలో ప్రవేశ పెట్టగా కౌన్సిల్ సభ్యులు చర్చించి 9 అంశాలను ఆమోదించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వచ్చే నెల 10 వ తేదీ న శ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లకు మరియు జాతర జరుగే దగ్గర మంచినీటి పైప్ లైన్ లీకేజీ రిపేర్ కొరకు రెండు అంశాలను ఏజండా లో చేర్చడం జరిగిందని తెలిపారు.సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు , కమిషనర్ గోల్కొండ నర్సయ్య ,అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్ ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు,మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

